నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 29 నవంబర్ 2023 | PEDDAPALLI | పేజీలు : 12
WEDNESDAY, NOVEMBER 29, 2023 | | PAGES




ధర్మారం: నంది మేడారంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి ఈశ్వర్

## కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే

- బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి
- నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడిని
- కారు గుర్తుకు ఓటేసి నన్ను దీవించండి
- మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గంలో ఒకేసారి దళితబంధు
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- ధర్మారంలో భారీ ర్యాలీ

..2లో



పెద్దపల్లిలోని జెండా చౌరస్తా వద్ద దాసరి మనోహర్‌రెడ్డి రోడ్‌షోకు తరలివచ్చిన ప్రజలు

మధ్యపేజీలో..



దాసరి మనోహర్‌రెడ్డిని ఎత్తుకొని జైకొడుతున్న యువకులు

# బీఆర్ఎస్‌దే హవా

## గెలుపు ధీమాలో శ్రేణులు

- నెల రోజులుగా హోరెత్తిన ప్రచారం ● సీట్ల ఖరారు నుంచే రంగంలోకి గులాబీ అభ్యర్థులు ● మూడు నెలల నుంచి ప్రజలతో మమేకం
- చేసిన అభివృద్ధి.. చేయబోయే పనులను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- అధినేత కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలతో ఫుల్ జోష్ ● ప్రసంగాలతో ఆలోచన రేకెత్తించిన సీఎం ● కరెంట్, ధరణి, ఓటు హక్కు వినియోగం, సింగరేణికి జీవం పోసిన తీరుపై చర్చ ● హామీలపై సంపూర్ణ విశ్వాసం
- మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సభలు, రోడ్‌షోలతో ఉత్సాహం
- సకల జనుల నుంచి పెరిగిన మద్దతు ● ముగిసిన ప్రచారం
- ఆఖరి రోజూ ప్రచారహోరు ● వేలాది మందితో రోడ్‌షోలు.. ర్యాలీలు

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. పోలింగ్‌కు 48 గంటల ముందే నిలిపేయాల్సి ఉండగా, మంగళవారం సాయంత్రం 5గంటలకే బంద్ అయింది. నెల నుంచి జోరుగా సాగిన ప్రచారం, ఆఖరి రోజూ హోరెత్తింది. రోడ్ షోలు, భారీ ర్యాలీలు, సభలతో ఎక్కడ చూసినా రాజకీయ వేడి కనిపించింది. అయితే ఆది నుంచీ ప్రజల మధ్యే ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులు అప్పుడే గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టులో అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే రంగంలోకి దిగారు. నిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతూ.. ప్రతి గడపనూ తడుతూ జనంతో మమేకమయ్యారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధిని.. తాము గెలిస్తే చేయబోయే పనులను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇటు ప్రగతి ప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించి జోష్ నింపారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు, సింగరేణిని నష్టాల్లోకి నెట్టిన తీరు, ఇప్పుడు మళ్లీ కరెంట్‌పై దొంగ మాటలు, ధరణి, రైతుబంధుపై చేస్తున్న కుట్రలు.. బీఆర్ఎస్ పాలనలో విజయాలు, సింగరేణిని ఆదుకున్న తీరు, 24గంటల కరెంట్, ధరణి, రైతుబంధుతో జరుగుతున్న మేలును కేసీఆర్ తన ప్రసంగాల్లో వివరిస్తూ ప్రజల్లో ఆలోచన రేకెత్తించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం, ప్రధానంగా ఆగమాగమై ఓటేస్తే జరిగే పరిణామాలు, ఆలోచించి వేస్తే కలిగే ప్రయోజనాలను వివరించగా, ప్రతి గ్రామంలోనూ జోరుగా చర్చిస్తున్నారు. అధినేత చెప్పిన విషయాలను అంగీకరిస్తూ.. సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తున్నారు. ఇటు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సభలు, రోడ్‌షోలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు.

- పెద్దపల్లి, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)

## మళ్లీ గెలిపిస్తే మరింత ప్రగతి

- తొమ్మిదిన్నరేండ్లలో ₹2వేల కోట్లతో అభివృద్ధి
- రైతు వ్యతిరేక కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లి, ఎలిగేడులో రోడ్‌షో

..2లో

10లో..

## కాంగ్రెస్‌కు ఓటమి భయం



- అందుకే రైతుబంధును అడ్డుకున్నది
- ప్రజల విశ్వాసం కోల్పోయిన హస్తం పార్టీ
- మంథని ప్రజలారా ఆలోచించండి
- బీసీ బిడ్డను ఆదరించండి
- వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తా
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని రూరల్ : లక్కెపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

## చెయ్యికి ఓటేస్తే బతుకులు ఆగమే

- తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష
- సింగరేణీయులను కడుపులో పెట్టుకున్నది ఆయనే
- తెలంగాణ ద్రోహి కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్
- ప్రజలు ఆలోచించి ఓటేయాలి
- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్
- జీడీకే-1 గనిపై ఎన్నికల ప్రచారం, ఖనిలో భారీ ర్యాలీ



గోదావరిఖని: ప్రధాన చౌరస్తా వద్ద మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

..వివరాలు 2లో